


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

మంగళవారం

15 అక్టోబర్ 2024

పేజీలు: 02




## కరెంటు వాతలు పెట్టేందుకు ప్రభుత్వం రెడీ

కరెంటు కోతల కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాతలు పెట్టేందుకు రెడీ అవుతోందంటూ కేటీఆర్ విమర్శించారు. 'కరెంటు ఛార్జీల మోతకు సర్కార్ రెడీ. 300 యూనిట్లు దాటితే కిలో వాట్‌కు ఫిక్స్‌డ్ ఛార్జీ ₹50' అనే వార్తను ఎక్స్‌లో షేర్ చేశారు. 'పవర్‌లోకి వచ్చి ఏడాది కాకముందే ఛార్జీలు పెంచి జనం మీద భారం మోపడానికి సిద్ధమయ్యారు. వినియోగదారులు జీరో బిల్లుల కోసం ఎదురు చూస్తుంటే మీరు కొత్త బాదుడు షురూ చేస్తారా?' అని ప్రశ్నించారు.



## దేవర 18 రోజుల వసూళ్లు

### తెలుగు రాష్ట్రాల్లో మొత్తం రూ.137.67 కోట్లు

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ మూవీ 'దేవర' మూడో వారంలోకి అడుగుపెట్టాడు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా మూవీకి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. దసరా బరిలో పలు సినిమాలు వచ్చినా, దేవర మాత్రం స్టెడీ కలెక్షన్స్‌తో ముందుకు వెళ్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 500 కోట్ల మేర గ్రాస్ వసూళ్లు రాబట్టినట్లుగా మేకర్స్ తెలిపారు. కాగా, ఈ సినిమా 18వ రోజు కూడా చెప్పుకోదగ్గ వసూళ్లను రాబట్టింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 18వ రోజు కూడా కోటి రూపాయల షేర్ వసూళ్లు రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. దీంతో ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం రూ.137.67 కోట్ల షేర్ వసూళ్లు రాబట్టింది.




## తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

గ్రూప్-1 మెయిన్స్‌కు అడ్డంకి తొలగిపోయింది. ఈ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకు తుది కీలో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని కోరారు. వీటిపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును సోమవారానికి రిజర్వు చేసింది. అయితే తీర్పును మంగళవారం వెలువరిస్తామని ప్రకటించింది. గ్రూప్-1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకమైనది. వీటితోపాటు ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో-33పై దాఖలైన కేసు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి 503 పోస్టులు, కొత్త నోటిఫికేషన్‌లో అదనంగా చేర్చిన 60 పోస్టులకు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి అవకాశం ఇవ్వాలన్న అంశంపై వేసిన కేసు, హైకోర్టు మళ్లీ రీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో, పాత నోటిఫికేషన్‌ను రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంపై పలువురు కేసులు వేశారు.

**అందుబాటులోకి హాల్ టికెట్లు..**

మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.



## సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్ తొలగింపు

సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్‌ను తొలగిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. గత కొన్నేళ్లుగా ఈ టోర్నీలో 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్‌ను అమలు చేస్తుండగా, 2023 సీజన్ నుంచి ఐపీఎల్‌లోనూ ప్రవేశ పెట్టారు. 2027 వరకూ దీనిని కొనసాగించనున్నట్లు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇటీవల వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లోనూ ఈ రూల్‌ను తొలగించాలని పలువురు క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.



## డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా

తెలంగాణలో డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా వేస్తున్నట్లు విద్యా శాఖ ప్రకటించింది. సాంకేతిక కారణాలతో వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. తదుపరి పోస్టింగ్ కౌన్సెలింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది. డీఎస్సీ-2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న 10,006 మంది కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే.. కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు తాజాగా విద్యా శాఖ ప్రకటించింది.



## రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

సీఎం రేవంత్ రేపు సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. ఎల్లుండి జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో పాల్గొననున్నారు. అనంతరం పార్టీ అధిష్ఠానంతో సమావేశమై క్యాబినెట్ విస్తరణపై చర్చిస్తారని సమాచారం.



## లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు

స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. ప్రధాన కంపెనీలు తమ సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలను ఈ వారం ప్రకటించనున్నందున ఇన్వెస్టర్లు ఉత్సాహంగా ఉన్నారు. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 198 పాయింట్లు పెరిగి 82,149 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 43 పాయింట్లు లాభపడి 25,172 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి 84.07 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రా టెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, బజాజ్‌ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. నెస్లేఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

లాసెట్ ప్రవేశాల షెడ్యూల్‌ను నాగార్జున యూనివర్సిటీ వీసీ ఆచార్య గంగాధర్ విడుదల చేశారు. లాసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులంతా ఈ నెల 16 నుంచి 20 లోపు రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్ చేయించుకోవాలన్నారు. 22 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక, 26న మార్పులు, 28న సీట్లు కేటాయిస్తామని చెప్పారు. సీట్లు పొందిన విద్యార్థులు 29, 30 తేదీల్లో ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలన్నారు.



## బ్రిటన్ ప్రధానికి ఫోన్ చేసిన ట్రూడో

బ్రిటన్ పీఎం కీర్ స్టార్మర్‌కు ఫోన్ చేసినట్టు కెనడా పీఎం జస్టిన్ ట్రూడో ట్వీట్ చేశారు. తమ పౌరులపై భారత ప్రభుత్వ ఏజెంట్ల టార్గెటెడ్ క్యాంపెయిన్‌ను వివరించానన్నారు. ప్రజల భద్రత, క్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంపై చర్చించామన్నారు. ఈ సీరియస్ మ్యాటర్ పరిష్కారానికి భారత్ సహకారం తీసుకొనేందుకు ఆసక్తిగా ఉన్నానన్నారు. జియోపాలిటిక్స్‌లో ప్రాధాన్యం తగ్గిన యూకేకు ఫోన్ చేస్తే లాభమేంటని నెటిజన్లు కౌంటర్ ఇస్తున్నారు.



## 1,121 కేజీల భారీ కూష్మాండాన్ని పండించి.. విజేతగా నిలిచిన అమెరికా టీచర్





గుమ్మడికాయ.. దీన్ని కూష్మాండం అని కూడా అంటారు. ఇది సాధారణంగా 20 నుంచి 30 కేజీలు ఉంటేనే అబ్బో అంటాం. అలాంటిది అమెరికా వాసులు ఈ పరిమాణం గుమ్మడికాయలు చూస్తే అబ్బే అంటారు. అంటే వారికి ఇది చాలా చిన్నవి అన్నమాట. అమెరికాలో గుమ్మడికాయల సాగు ఎక్కువ. కొందరు రైతులు భారీ పరిమాణంలో పండిస్తే.. ఇంకొంతమంది వివిధ ఆకృతుల్లో తీర్చిదిద్దుతుంటారు. అలా పండించిన గుమ్మడికాయలను పదర్శించేందుకు ఏటా ఛాంపియన్ షిప్ కూడా నిర్వహిస్తారు. ఈ సారి కూడా దక్షిణ శాన్‌ఫ్రాన్సిస్కోలోని హాఫ్ మూన్‌బేలో 51వ వరల్డ్ ఛాంపియన్ షిప్ పంప్‌కిన్ వేఆఫ్ నిర్వహించారు. ఈ పోటీల్లో మిన్నెసోటాలోని అనోకాకు చెందిన ట్రావిస్ జింజర్ అనే హార్టీకల్చర్ టీచర్ భారీ సైజు గుమ్మడికాయతో విజేతగా నిలిచారు.

## అందాలతో షాలిని పాండే

సినిమా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకుని ఆ తర్వాత కార్నర్ అయిన వారు చాలా మంది ఉన్నారు. పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా అంతే.. ఓవర్ నైట్ లో క్రేజ్ తెచ్చుకుంది. తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుస అవకాశాలు అందుకుంది కానీ తక్కువ సమయంలోనే కార్నర్ అయ్యింది. ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? తొలి సినిమాతోనే కుర్రాళ్ళ మనసు దోచేసింది ఆ బ్యూటీ. సినిమాల మీద ఇష్టంతో ఇంటి నుంచి పారిపోయింది ఆమె.. ఇప్పుడు సినిమాలతో కంటే సోషల్ మీడియాతో అభిమానులను ఆకట్టుకుంటోంది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఇంతకూ పై ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో కాదు గ్లామరస్ బ్యూటీ షాలిని పాండే . సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'అర్జున్ రెడ్డి' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది షాలినీ పాండే. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన ఆ తర్వాతి సినిమాలో పెద్దగా మెరవలేదు. అర్జున్ రెడ్డి సినిమా తర్వాత ఆమె కొన్ని సినిమాలు చేసినప్పటికీ అవి సక్సెస్ కాలేదు.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## ఎన్నికల్లో ఫ్రీబీస్.. కేంద్రం, ఈసీఐకి సుప్రీం కోర్టు నోటీసులు

ఎలక్షన్ల ముంగిట రాజకీయ పార్టీలిచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణిస్తూ ఆదేశాలివ్వాలన్న పిల్‌పై ముందడుగు పడింది. కేంద్రం, ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఇదే అంశంపై నమోదైన పెండింగ్ కేసులనూ ఈ పిటిషన్‌కు ట్యాగ్ చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా వెంటనే పటిష్ఠ చర్యలు తీసుకొనేలా ECIకి ఆదేశాలివ్వాలని పిటిషన్‌దారులు సుప్రీం కోర్టును కోరారు. విచారణపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ఏపీ జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రుల నియామకం

జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

*విజయనగరం- వంగలపూడి అనిత
*విశాఖ- డోలా బాల వీరాంజనేయస్వామి
*శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్
*పార్వతీపురం మన్యం, కోనసీమ- అచ్చెన్నాయుడు
*అనకాపల్లి- కొల్లు రవీంద్ర
*కాకినాడ- పొంగూరు నారాయణ
*ఏలూరు- నాదెండ్ల మనోహర్
*ఎన్టీఆర్- సత్యకుమార్








## ఫోన్ పే 'ఫైర్ క్రాకర్' ఇన్సూరెన్స్ పాలసీ

దీపావళి సందర్భంగా ఫోన్ పే 'ఫైర్ క్రాకర్' పాలసీని తీసుకొచ్చింది. బాణసంచా సంబంధిత ప్రమాదాలకు ఈ బీమా అందించనుంది. ఈ ప్లాన్ కింద రూ.9 చెల్లించి వినియోగదారులు రూ.25 వేల వరకు బీమా కవరేజీ పొందొచ్చు. ఈ నెల 25వ తేదీ నుంచి 10 రోజుల పాటు కవరేజీ పొందొచ్చని కంపెనీ తెలిపింది. ఫోన్ పే యాప్ ద్వారా దీనిని కొనుగోలు చేయొచ్చు. బజాజ్ ఇన్సూరెన్స్‌తో కలిసి ఈ పాలసీని ఫోన్‌పే తీసుకొచ్చింది.

## తిరుమలలో భక్తుల రద్దీ

సెలవులు ముగిసినా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లనీ నిండి వెలుపల క్యూలైన్లలో భక్తులు వేచిఉన్నారు. దీంతో టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు 6 గంటలు పపడుతుండగా, దర్శన టికెట్లు లేని భక్తులకు 20 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తున్నది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 5 గంటల్లో దర్శనం లభిస్తున్నది. కాగా, బుధవారం వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. నేడు సిఫారసు లెటర్లను తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. ఇక సోమవారం అర్ధరాత్రి వరకు 75,361 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,850 మంది భక్తులు తలనీలాలు సర్పించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.61 కోట్ల ఆదాయం సమకూరింది.





## మిసైల్ మ్యాన్ స్ఫూర్తిదాయక కోట్స్!

యువతలో స్ఫూర్తినింపేందుకు ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన సూక్తులు మీకోసం. 1. సక్సెస్ అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్‌గా మారడమే. 2. నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలనుకుంటే.. ముందు సూర్యుడిలా మండటానికి సిద్ధపడాలి. 3. ఒక మంచి పుస్తకం వందమంది మిత్రులతో సమానం. కానీ ఓ మంచి స్నేహితుడు గ్రంథాలయంతో సమానం. 4. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి. 5. మన జననం సాధారణమైనదే కావచ్చు.. కానీ మన మరణం చరిత్ర సృష్టించేలా ఉండాలి.




### సుప్రీమ్ హీరో బర్త్‌డే ట్రీట్‌గా

## ఎస్‌డీటీ18 వరల్డ్ గ్లింప్స్..

సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీకి సంబంధించి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో 18వ చిత్రంగా తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. రోహిత్ కెపి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌డీటీ18 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తుండగా.. 'హను-మాన్' ప్రొడ్యూసర్ నిర్మిస్తున్నాడు. కాగా, సాయి తేజ్ బర్త్ డే ట్రీట్‌గా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో ఈ సినిమా ప్రారంభోత్సవం నుండి సినిమాను ఎంత భారీగా తెరకెక్కిస్తున్నారో మనకు చూపెట్టారు. ఈ సినిమా కోసం భారీ సెట్స్, పీరియాడిక్ మూవీ కావడంతో ఆకాలం నాటి పరిస్థితులను మనకు చూపెట్టనున్నారు. దీని కోసం చిత్ర యూనిట్ తీవ్రంగా కష్టపడుతున్నారు. ఈ సినిమా కోసం భారీ ఆయుధాలను డిజైన్ చేయడం, ఆర్టిస్టుల మేకోవర్.. ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో సాయి తేజ్ తన బాడీని మలుచుకున్న తీరు సూపర్‌గా ఉందని అభిమానులు అంటున్నారు. సాయి తేజ్ ఈ సినిమా కోసం బీస్ట్ మోడ్‌లోకి మారిపోయాడు. ఇలా సినిమాలోని ప్రతి క్రాఫ్ట్ కూడా ఎస్‌డీటీ18 కోసం ఎంతలా కష్టపడుతున్నారో మనకు ఈ వీడియో గ్లింప్స్‌లో చూపెట్టారు. ఈ సినిమాలో అందాల భామ ఐశ్వర్య లక్ష్మీ హీరోయిన్‌గా నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామా మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాను నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదు: హారిస్

త్వరలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారాల్లో దూకుడు పెంచారు. తన ప్రచారాల్లో తరచూ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించే విధానాలపై విమర్శనాస్త్రాలు సంధిస్తుంటారు. తాజాగా ఓ టీవీ షోలో పాల్గొన్న హారిస్ ట్రంప్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదన్నారు. ట్రంప్‌నకు మద్దతు ఇవ్వని వారిని, తన విధానాలను అనుసరించకుండా ఎదురు తిరిగేవారిని దేశానికి శత్రువుగా పరిగణిస్తారని ఆరోపించారు. అది ఆయన మాటల్లోనే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల రోజు ట్రంప్ మద్దతుదారులు చేసే పనులను చూసి.. ఆందోళన చెందనని ఆమె పేర్కొన్నారు. ఆయన చేసే పనులు ప్రజల స్వేచ్ఛను ప్రమాదంలో పడేస్తాయని మండిపడ్డారు. మనలోనే మనకు శత్రువులు ఉన్నారని, రాడికల్ లెఫ్ట్ భావజాలంతో కొందరు వెర్రితలలు వేస్తున్నారని ఆరోపించారు. ట్రంప్ మళ్లీ అధికారంలోకి వస్తే అమెరికాకు ప్రమాదంగా మారతాడన్నారు. అధికారంలోకి వస్తే ఆయన దేశ సమస్యలను కాకుండా... విద్యార్థులను, జర్నలిస్టులను, ఎన్నికల అధికారులను, న్యాయమూర్తులను లక్ష్యంగా చేసుకుంటాడన్నారు. తనపై రాజకీయంగా వ్యతిరేకతను చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవడానికి నేషనల్ గార్డ్ లేదా యూఎస్ మిలిటరీని ఉపయోగించాలని ట్రంప్



ఇటీవల అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. కాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న సర్వేల్లో ట్రంప్‌తో పోలిస్తే అభ్యర్థి రేసులో గెలుపు అవకాశాలు హారిస్‌కే ఎక్కువగా ఉన్నట్లు వివిధ సర్వేలు వెల్లడించాయి.



## బిష్ణోయ్ గ్యాంగ్‌లో 700 మంది షూటర్లు..

పేదలు, దారి తప్పిన యువకులతో ముఠా నిర్వహణ ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సీనియర్ నేత బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ బిష్ణోయ్ ముఠా పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ గ్యాంగ్ పనితీరు చర్చకు వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం లారెన్స్ బిష్ణోయ్ ముఠాలో 700 మందికి పైగా షూటర్లు ఉంటారు. ఈ ముఠా స్థానిక గ్యాంగ్ స్టర్ల సాయంతో షూటర్లను అద్దెకు తీసుకొని వారికి ఆయుధ శిక్షణ ఇచ్చి వారి చేత హత్యలు చేయిస్తూ వారికి బాగా డబ్బు ముట్టు చెప్తుంది. ఈ ముఠాలో ఎక్కువగా పేదలు, బాలలు, దారి తప్పిన యువకులు ఉంటారు. గతంలో పంజాబ్‌కే పరిమితమైన లారెన్స్ ముఠా నేరాలు ప్రస్తుతం ఉత్తరాదిలోని 12 రాష్ట్రాలకు విస్తరించింది. కెనడా, పాకిస్థాన్, దుబాయ్, అమెరికా దేశాల్లోనూ ఈ ముఠాకు నెట్‌వర్క్ ఉంది. ఈ ముఠాకు ఖలిస్థాని ఉగ్రవాదులతోనూ, ఖలిస్థానీ వేర్పాటు వాద గ్రూపులతోనూ సంబంధాలు ఉన్నాయి. ఈ మఠాకు లాజిస్టిక్, న్యాయ వ్యవహారాలు, సమాచార సేకరణకు ప్రత్యేక విభాగాలు ఉన్నాయి. లారెన్స్ జైల్లో ఉన్నా మొబైల్ ఫోన్ సాయంతో ముఠా సభ్యులతో మాట్లాడుతుంటాడు. దేశ, విదేశాల్లోని తన అనుచరులతో కమ్యూనికేషన్ కోసం సిగ్నల్, టెలిగ్రామ్ లాంటి యాప్‌లు కూడా వినియోగిస్తుంటాడు. లారెన్స్ బిష్ణోయ్ ముఠా పంజాబీ గాయకులు, లిక్కర్ మాఫియా, డ్రగ్ ట్రాఫికర్లు, ప్రముఖ వ్యాపారులను బెదిరించి డబ్బు వసూళ్లకు పాల్పడుతుంది. దోపిడీలు, హత్యలు, ఆయుధాల స్మగ్లింగ్ లాంటి నేరాల్లో ఈ గ్యాంగ్ ప్రమేయం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. 2014లో లారెన్స్ మొదటిసారి అరెస్టయినప్పుడు పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకొని నేపాల్ పారిపోయాడు. ఆ తర్వాత 2016లో అరెస్టై అప్పటి నుంచి గుజరాత్‌లోని సబర్మతి జైల్లోనే ఉన్నాడు. 2022లో ప్రముఖ పంజాబీ గాయకుడు సిధూ మూసే వాలా హత్యతో లారెన్స్ ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాడు. లారెన్స్‌పై హత్య, దోపిడీ తదితర నేరాలకు సంబంధించి రెండు డజన్ల కేసులున్నాయి. నేరాలు చేయడంలో లారెన్స్ ముఠాకు, దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌కు పోలికలున్నాయని పోలీసులు చెప్తారు. లారెన్స్ ముఠా కార్పొరేట్ కంపెనీ తరహాలో పనిచేస్తుందని తెలిపారు.

హిట్ లిస్ట్‌లో ఇంకా ఎవరున్నారు?

ఎన్ఐఏ దర్యాప్తు సమయంలో తన హిట్ లిస్ట్‌లో ఎవరున్నారో లారెన్స్ వెల్లడించారు. దాని ప్రకారం బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నారు. బిగ్ బాస్ 17 విజేత మునావర్ ఫారూఖీ, గాయకుడు సిధూ మూసే వాలా మేనేజర్ షగన్‌ప్రీత్ సింగ్, బాబా సిద్ధిఖీ కుమారుడు జీషాన్ సిద్ధిఖీ, గ్యాంగ్‌స్టర్ కౌశల్ చౌదరి ఈ జాబితాలో ఉన్నారు.

సల్మాన్ ఖాన్ ఎందుకు టార్గెట్ అయ్యారు?

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 1998లో కృష్ణ జింకలను వేటాడారు. దీనిపై కేసు నడుస్తున్నది. కృష్ణ జింకలను బిష్ణోయ్ వర్గం పవిత్రంగా భావిస్తారు. ఇదే వర్గానికి చెందిన లారెన్స్‌కు సల్మాన్ ఖాన్ జింకల వేట నచ్చలేదు. దీంతో 2018 నుంచి సల్మాన్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ ముఠా పని చేస్తున్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయన ఇంటిపై కాల్పులు జరిపింది. అంతకు ముందు ఆయన ఫామ్ హౌస్ వద్ద రెక్కీలు నిర్వహించింది. సుమారు 25 మంది సల్మాన్ ఖాన్‌పై దాడికి సిద్ధమవుతున్నారని ఇంటెలిజెన్స్ గుర్తించింది.



### హాట్ లుక్స్ తో ఫిదా చేస్తోన్న

## కృతి సనన్

ఢిల్లీలో పుట్టి పెరిగిన కృతి సనన్.. తెలుగులో మహేష్ బాబు సరసన 'నేనొక్కడినే' సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగులో నాగ చైతన్యకు జోడిగా దోచెయ్ మూవీలో యాక్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్స్ గా నిలిచాయి. ఆ తర్వాత తెలుగు హీరో ప్రభాస్ హీరోగా నటించిన ఆదిపురుష్ మూవీలో యాక్ట్ చేసింది. మొత్తంగా కృతి సనన్ తెలుగులో హీరోల పాలిట ఐరన్ లెగ్ గా మారిందనే కామెంట్స్ వినిపించాయి. టాలీవుడ్ హీరోలతో నటించిన సినిమాలేవి పెద్దగా బాక్సాఫీస్ దగ్గర ఏవి వర్కౌట్ కాలేదు.ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. కానీ కృతి సనన్.. ముందుగా తెలుగులో రచ్చ చేసినా కృతికి ఆదరణ దక్కలేదు. ఆ తర్వాత బాలీవుడ్ లో కథానాయికగా నంబర్ వన్ కథానాయికగా సత్తా చాటుతూనే ఉంది.కృతి సనన్.. తెలుగులో మహేష్ బాబు హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'నేనొక్కడినే' వన్ చిత్రంతో కథానాయికగా పరిచయం అయింది.కెరీర్ స్టార్ట్ చేసిన తక్కువ టైమ్ లోనే 2021 యేడాదికి గాను నేషనల్ అవార్డు విన్నర్ గా నిలిచింది కృతి సనన్.